ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 02.12.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మన్మోహన్ సింగ్ ఎర్త్ విజ్ఞాన విశ్వ విద్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.

2. హైదరాబాద్ శివారులోని పలు పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలన్న రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిన్న ఆమోదం తెలిపారు.

3. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు, బీజేపీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్రానికి సంబంధించిన అపరిష్కృత అంశాల పరిష్కారానికి సహకరించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

4. రాష్ట్రంలో డీసీసీల అధ్యక్షుల నియామక ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు.

---------------------------

**ఎర్త్ యూనివర్సిటీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభిస్తారు. పూర్తి వివరాలు మా భద్రాద్రి కొత్తగూడెం విలేకరి హరి అందిస్తారు.

**వాయిస్ కాస్ట్ - హరి**

**పీటీసీ - భద్రాద్రి**

---------------------

**జూపల్లి**

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ఎల్లుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ పర్యటన నేపథ్యంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఈరోజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధికారులతో కలిసి ఇందిరా ప్రియదర్శిని స్టేడియాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయనున్న పనులు, బహిరంగ స్థలం, హెలిపాడ్, పార్కింగ్, ప్రజలకు కల్పించాల్సిన సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

**జీఎస్**

---------------------------

**గవర్నర్ ఆమోదం**

హైదరాబాద్ శివారులోని పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయాలన్న రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిన్న ఆమోదం తెలిపారు. మొత్తం 27 స్థానిక సంస్థలను హైదరాబాద్ మహా నగరపాలక సంస్థలో కలిపేందుకు పచ్చజెండా ఊపారు. ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం చేయడంతో విలీన ప్రక్రియ ఇక లాంఛనమేనని జీహెచ్ఎంసీ తెలిపింది. గవర్నర్ ఆమోదం తెలపడంతో... విలీన ప్రక్రియ ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందో ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనుందని అధికారులు తెలిపారు. విలీన ప్రక్రియ పూర్తయ్యాక ప్రభుత్వం డివిజన్ల పునర్విభజన చేపడుతుంది.

**జీఎస్**

-----------------------

**మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు, పార్లమెంట్ సభ్యులు రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలు పరిష్కారం కావడానికి సహకరించాలని బీసీ సంక్షేమ శాఖ

మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు సభలో ఏదైనా అంశం ప్రస్తావించినప్పుడు బీజేపీ సభ్యుల సహకారం ఉండాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం తొందరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు.

**జీఎస్**

------------------------

**ఎన్నికలు లేవు**

తొలి విడత ఎన్నికలు నిర్వహించనున్న 4వేల 236 పంచాయతీలకు గాను.. ఐదు సర్పంచి స్థానాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. అలాగే వార్డులకు సంబంధించి 133 చోట్ల నామినేషన్లు దాఖలు కాలేదు. మిగిలిన 37వేల 179 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి 85వేల 428 నామినేషన్లు అర్హత సాధించాయి. ఈ మేరకు నామినేషన్ పత్రాల పరిశీలన పూర్తికాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం వివరాలను వెల్లడించింది.

**జీఎస్**

-----------------------

**అంగన్ వాడీ**

సంపూర్ణత అభియాన్ పథకం కింద అంగన్వాడి సెంటర్ల ద్వారా తమకు అన్ని రకాల పప్పు ధాన్యాలు, నాణ్యమైన భోజనం అందిస్తున్నారని ఆసిఫాబాద్ జిల్లా ఏదులపాడుకు చెందిన గర్భిణీ మహిళ శ్రావణి చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ..

**బైట్ - శ్రావణి**

**పీటీసీ - ఆసిఫాబాద్**

---------------------------

**LS - ADJOURN**

లోక్ సభలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ సహ పలు అంశాలపై గందరగోళం చెలరేగడంతో మధ్యాహ్నానికి సభ వాయిదాపడింది. ఉదయం 11 గంటలకు తొలుత సభ

సమావేశమైనప్పుడు జార్జియా పార్లమెంట్ అధ్యక్షుడు షెల్వా పప్వాశ్విలి నేతృత్వంలోని జార్జియా పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి లోక్సభ స్పీకర్ ఓం బిర్లా స్వాగతం పలికారు. ఈ ప్రతినిధి బృంద పర్యటన జార్జియా, భారతదేశాల గాఢమైన సంబంధాలకు ప్రతీక అన్నారు. ప్రశ్నోత్తరాలు చేపట్టినప్పుడు ప్రత్యేక సవరణ, మొదలైన అంశాలపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు ఇవ్వడం ప్రారంభించారు. ఆ గందరగోళం మధ్యే సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చారు. అయితే విపక్షాల సభ్యులు వెల్ లోకి వచ్చి నినాదాలిచ్చారు. సభ్యులు తమ స్థానాలకు చేరుకోవాలని స్పీకర్ చేసిన విజ్ఞప్తి ఫలితం ఇవ్వలేదు.

**NSD**

----------------------------

**పీసీసీ**

హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం ఈరోజు నిర్వహించారు. ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు పార్టీ ముఖ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజ్ నూతన డీసీసీ అధ్యక్షులకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె మట్లాడుతూ.. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు సైతం సొంత జిల్లాల విషయంలో జోక్యం చేసుకోకుండా, కేవలం ప్యానెల్ ద్వారా నిష్పక్షపాతంగా డీసీసీల ఎంపిక జరిగిందన్నారు. వీరి పనితీరు ఆధారంగానే ప్రభుత్వంలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక జరగాలని, ఈ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై పోరాడతామని ప్రకటించారు. జనవరిలో నూతన డీసీసీలకు శిక్షణ ఉంటుందని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు.

**పీటీసీ - హైదరాబాద్**

----------------------------

**స్కూల్స్**

ప్రభుత్వ పాఠశాలల్లో చెప్పా పెట్టకుండా, అధికారికంగా సెలవుపత్రం ఇవ్వకుండా విధులకు నెల రోజులపాటు గైర్హాజరైతే వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ నిన్న ముఖ గుర్తింపు హాజరు, మధ్యాహ్న భోజనం అమలు తదితర అంశాలపై డీఈఓలతో ఆన్‌లైన్‌లో సమీక్షించారు. ఎఫ్‌ఆర్‌ఎస్ అమలు తర్వాత ఉపాధ్యాయుల హాజరు శాతం, అనధికారిక గైర్హాజరు తదితర అంశాలపై చర్చించారు. ఈ వివరాలు డీఈఓలకు కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నందున వాటిపై తరచూ సమీక్షించాలని ఆదేశించారు.

**జీఎస్**

-----------------------------

**హైకోర్టు**

ఐఏఎస్ అధికారులకు చెందిన పోస్టుల్లో ఐపీఎస్ అధికారులను నియమించడంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నిన్న హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ కార్యదర్శి హోదా పోస్టుల్లో ఐపీఎస్ అధికారులను నియమిస్తూ సెప్టెంబరు 26న ప్రభుత్వం జారీ చేసిన జీవో 1342ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ పై జస్టిస్ సూరేపల్లి నంద విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు విన్న న్యాయమూర్తి జీవో 1342 జారీపై కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించారు.

**డెస్క్**

--------------------------

**పర్యటన**

ఈనెల 6 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, దేవరకొండ పర్యటన దృష్ట్యా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ లు పరిశీలించారు. అనంతరం దేవరకొండ ఆర్ డి ఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున నిబంధనలకు

లోబడి విధులు నిర్వర్తించాలని ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగవద్దని అధికారులను ఆదేశించారు.

**పీటీసీ - నల్గొండ**

---------------------------

**ఫ్లై ఓవర్**

హైదరాబాద్-యాదాద్రి ఎన్‌హెచ్-163 పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ వద్ద ఆరు వరుసల రహదారితో ఫ్లైఓవర్‌ను నిర్మించాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయం తీసుకుంది. ఈ రహదారి నిర్మాణానికి 75 కోట్ల రూపాయలకు పైగా అంచనాతో బిడ్‌లను ఆహ్వానించింది. ఈ నెల 27 వరకు సాంకేతిక, ఆర్థిక విభాగాల్లో నిర్మాణ సంస్థలు బిడ్‌లను సమర్పించాల్సి ఉంటుంది. 29న బిడ్‌లను తెరుస్తారు. పనులను దక్కించుకునే సంస్థ 18 నెలల్లో ఫ్లైఓవర్‌ను పూర్తిచేయాల్సి ఉంటుంది.

**జీఎస్**

----------------------------

**బీసీ స్టడీ సర్కిల్**

విదేశాల్లోని ప్రతిష్టాత్మక విశ్వ విద్యాలయాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి దోహదం చేసే ఐఈఎల్ టీఎస్ శిక్షణ కోర్సును బీసీ స్టడీ సర్కిల్ లో ఉచితంగా అందిస్తున్నట్లు సర్కిల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్ కోర్సు లకు చెందిన గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు ఈనెల 21 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**పీటీసీ - సిరిసిల్ల**

-------------------------